RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | సోమవారం, మే 11, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 31 | పేజీలు: 8 | వెల : రూ.1



## ఎర్రవెల్లిలో 12న బీఆర్ఎస్ కీలక సమావేశం

పార్టీ బలోపేతంపై చర్చ

# "వికసిత్ తెలంగాణే లక్ష్యం" ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

### తెలంగాణ అభివృద్ధికి ఎన్డీఏ కట్టుబాటు - కాంగ్రెస్‌పై ఘాటు విమర్శలు

హైదరాబాద్: వాయిస్ టుడే  రాష్ట్ర అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమనే సిద్ధాంతంతో బిజెపి ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' లక్ష్యంలో తెలంగాణ, హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తున్నాయని, అందుకే రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. జహీరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న ఆధునిక పారిశ్రామిక వ్యవస్థ, వరంగల్‌లో నిర్మిస్తున్న 'పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్' ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు రైతులు, మధ్యతరగతి ప్రజలకు పెద్దగా మేలు చేస్తాయని చెప్పారు. పత్తి రైతుల ఆదాయం పెంచేందుకు కేంద్రం వేల కోట్ల రూపాయలతో ప్రత్యేక మిషన్ ప్రారంభించినట్లు వెల్లడించారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి, ఉపాధి కల్పనే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేసిన ప్రధాని, మావోయిస్టుల ప్రభావం నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించడంలో బీజేపీ, ఎన్డీఏ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అవసరమని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేసిన మోదీ, ఆ పార్టీ ముస్లిం లీగ్, మావోయిస్టు భావజాలానికి దగ్గరవుతోందని ఆరోపించారు. దేశాన్ని విభజించే విధంగా విద్వేష రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. మావోయిస్టులపై కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటుంటే, వారిని రక్షించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని అన్నారు. దేశవ్యాప్తంగా కుటుంబ రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన వైపు మొగ్గుచూపుతున్నారని చెప్పారు. అస్సాం, బెంగాల్, పుదుచ్చేరిలో బీజేపీ విజయాలను ఉదాహరణగా పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అఖండ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా తెలంగాణకు వచ్చిన ప్రధానికి ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర అభివృద్ధికి రూ. 9,700 కోట్ల ప్రాజెక్టులను అంకితం చేసినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ



బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ, నక్సలిజం, విచ్ఛిన్నకర శక్తులు మరియు కుటుంబ పాలనపై బీజేపీ పోరాటం కొనసాగుతుందని అన్నారు. మోదీ నాయకత్వంలో తెలంగాణ సమగ్రాభివృద్ధే లక్ష్యమని స్పష్టం చేశారు.



## కౌన్సిలర్ నుంచి కేంద్ర మంత్రి వరకు బండి సంజయ్ ఎదుగుదలపై అసూయతో దుష్ప్రచారం: మున్నూరుకాపు నేతల ఆగ్రహం

ఎర్రమంజిల్: కౌన్సిలర్ స్థాయి నుంచి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఎదిగిన బండి సంజయ్ కుమార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారాలు జరుగుతున్నాయని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం పటేల్ విమర్శించారు. ఆదివారం ఎర్రమంజిల్‌లోని హోటల్ మెర్క్యూర్‌లో తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలలో బలమైన సామాజికవర్గమైన మున్నూరుకాపులపై ఇటీవల అనేక కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన కులగణనలో మున్నూరుకాపుల జనాభాను కేవలం 3.9 శాతంగా చూపించడం ద్వారా తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కౌన్సిలర్ స్థాయి నుంచి ఎదిగి నేడు కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న బండి సంజయ్‌పై రాజకీయ కుతంత్రాలు జరుగుతున్నాయని, ఆయన కుమారుడిపై చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఎదిగితే వారిని అణచివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బండి సంజయ్ కుమారుడు ఎలాంటి తప్పు చేసినా చట్టం తన పని తాను చేస్తుందని, కానీ నిజాలు బయటకు రాకముందే అభాండాలు వేయడం సరికాదని చెప్పారు. బండి సంజయ్ వెనుక 40 లక్షల మంది మున్నూరుకాపులు అండగా ఉంటారని స్పష్టం చేశారు. తెలంగాణ మున్నూరుకాపు పటేల్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ, బండి సంజయ్ కుటుంబ ప్రతిష్టను దిగజార్చేందుకు పన్నాగాలు జరుగుతున్నాయని అన్నారు. బడుగు వర్గాల నుంచి వచ్చిన నాయకుడిగా ఆయనకు రాష్ట్రంలో

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణకు హెచ్చరిక.. 47 డిగ్రీలకు చేరనున్న ఉష్ణోగ్రతలు

- తెలంగాణలో మంగళవారం నుంచి మళ్లీ పెరగనున్న ఉష్ణోగ్రతలు
- తూర్పు తెలంగాణలో 47 డిగ్రీలకు చేరే అవకాశం
- రాబోయే పది రోజుల పాటు పలు జిల్లాల్లో తీవ్ర వడగాల్పులు
- మహబూబాబాద్ జిల్లాలో వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులు



## తిరుమలలో హెవీ రష్... కృష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు క్యూలైన్లు

- ఆదివారం కావడంతో తిరుమలలో భారీగా పెరిగిన భక్తుల రద్దీ
- శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండిపోయిన వైనం
- శనివారం శ్రీవారిని దర్శించుకున్న 81,512 మంది భక్తులు
- హుండీ ద్వారా రూ. 3.23 కోట్ల ఆదాయం

# పవన్ కళ్యాణ్ నివాసానికి ప్రధాని నరేంద్ర మోదీ

### పవన్ కళ్యాణ్ ఆరోగ్యం ఆరా తీసిన ప్రధాని -- ఆత్మీయతకు కృతజ్ఞతలు

హైదరాబాద్, మే 11 (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి విచ్చేసిన భారత ప్రధాని నరేంద్ర మోదీకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హృదయపూర్వక స్వాగతం పలికారు. తన భార్య అన్నా కొనిదెల, పిల్లలతో కలిసి ప్రధానికి ఆతిథ్యం ఇచ్చారు. తన ఆరోగ్యం గురించి వ్యక్తిగతంగా విచారించేందుకు ప్రధాని ఇంటికి రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పవన్ కళ్యాణ్ తెలిపారు. అత్యంత వ్యస్తత మధ్య కూడా సమయం కేటాయించి పరామర్శించడం మోదీ మానవీయతకు నిదర్శనమని అన్నారు. ఏప్రిల్ 19న శస్త్రచికిత్స అనంతరం ప్రధాని ఫోన్ ద్వారా ఆరోగ్యంపై ఆరా తీశారని, ఆ సమయంలో ఇచ్చిన ధైర్యం ఎంతో బలాన్నిచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కోలుకుంటున్న సమయంలో స్వయంగా ఇంటికి విచ్చేసి పరామర్శించడం మరింత ఆత్మీయతను తెలియజేస్తోందన్నారు. ప్రతి వ్యక్తిని కుటుంబ సభ్యుల్లా భావిస్తూ వారి శ్రేయస్సును ముందుగా ఉంచే నాయకత్వం మోదీ ప్రత్యేకత అని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. దేశ బాధ్యతల మధ్య కూడా వ్యక్తిగత అనుబంధాన్ని కొనసాగించడం



ఆయన గొప్పతనమని చెప్పారు. ప్రధాని ఆశీర్వాదాలు, మార్గదర్శకత్వం తనకు ఎప్పటికీ ప్రత్యేకమని, ఈ స్మరణీయ సందర్శనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# మోదీకి వెంకటగిరి జామ్దానీ శ్రీవారి చిత్రం

### హైదరాబాద్ పర్యటనలో ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు ఆతిథ్యం

### వెంకటగిరి జామ్దానీ నేతతో నేసిన శ్రీవారి చిత్రాన్ని బహూకరించిన సీఎం కుటుంబం

### మంత్రి నారా లోకేష్‌ను ఆప్యాయంగా పలకరించిన ప్రధాని

హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబం అరుదైన, ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి తమ కుటుంబం తరఫున ఒక విశిష్టమైన బహుమతిని అందించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కళావైభవానికి ప్రతీకగా నిలిచే వెంకటగిరి జామ్దానీ నేతతో ప్రత్యేకంగా రూపొందించిన శ్రీవారి చిత్రపటాన్ని కానుకగా సమర్పించారు. తిరుమల శ్రీవారిని కీర్తించే శ్లోకంతో పాటు నేసిన ఈ చిత్రపటం రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంపదకు అద్దం పట్టేలా ఉంది. తమ ఇంటికి వచ్చిన విశిష్ట అతిథికి ఏపీ సంప్రదాయాన్ని ప్రతిబింబించే కానుకను అందించి చంద్రబాబు కుటుంబం తమ గౌరవాన్ని చాటుకుంది. తన అధికారిక పర్యటనలో భాగంగా హైదరాబాద్ వచ్చిన ప్రధాని మోదీ, తన బిజీ షెడ్యూల్‌లోనూ చంద్రబాబు కుటుంబానికి ప్రత్యేకంగా గంటకు పైగా సమయం కేటాయించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా వారికి ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ వంటకాలతో తేనీటి విందు ఇచ్చారు. ఈ భేటీలో ప్రధాని మోదీ, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఆప్యాయంగా పలకరించారు. వారి మధ్య ఉన్న సాన్నిహిత్యం మరోసారి స్పష్టంగా కనిపించింది. ఇది కేవలం టీడీపీ-బీజేపీ రాజకీయ బంధం మాత్రమే కాదని, ప్రధాని మోదీకి, నారా కుటుంబానికి మధ్య బలమైన వ్యక్తిగత అనుబంధం ఉందని ఈ సంఘటన నిరూపిస్తోందని టీడీపీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాని మోదీ, నారా లోకేష్ మధ్య మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో అనేక సందర్భాల్లో లోకేష్ పనితీరును, నాయకత్వ లక్షణాలను ప్రధాని బహిరంగంగానే ప్రశంసించారు. ఎన్నికల సమయంలో కూటమి సభల నిర్వహణ బాధ్యతలను లోకేష్ సమర్థంగా నిర్వర్తించడాన్ని మోదీ గుర్తించి



అభినందించారు. అంతకుముందు కూడా విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను విజయవంతం చేసినందుకు లోకేష్‌ను కొనియాడారు. "గతసారి చూసినప్పటి కంటే బరువు తగ్గావు లోకేష్" అంటూ ఒక సభలో ప్రధాని వ్యాఖ్యానించడం వారి మధ్య ఉన్న చనువుకు నిదర్శనం. ఈ అనుబంధంతోనే గతంలో నారా లోకేష్‌ను కుటుంబసమేతంగా ఢిల్లీలోని తన నివాసానికి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ఆహ్వానించారు. లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో దాదాపు రెండు గంటల పాటు గడిపారు. ఆ భేటీలో దేవాన్ష్‌ను ఒడిలో కూర్చోబెట్టుకుని ప్రధాని ఆప్యాయంగా మాట్లాడారు. లోకేష్ తన పాదయాత్ర విశేషాలతో రూపొందించిన 'యువగళం' కాఫీ టేబుల్ బుక్‌ను ప్రధాని చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. తాను గురువుగా భావించే మోదీ మార్గదర్శకత్వంలోనే ముందుకు సాగుతానని లోకేష్ పలు సందర్భాల్లో చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో 'డబుల్ ఇంజన్ సర్కార్' వేగంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ఈ బంధం కీలకంగా మారుతోంది.

వాయిస్
సోమవారం, మే 11, 2026

# యువత ధైర్యంగా ఇంటర్వ్యూలను ఎదుర్కొని... స్వయంఉపాధితో నిలబడాలి: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా, వాయిస్ టుడే ప్రతినిధి: యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కుంభం ఫౌండేషన్ మరియు 1ఎం 1బి సంయుక్త ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా విజయవంతంగా కొనసాగుతోంది. గత రెండు రోజులుగా నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలు, టోకెన్ల కేటాయింపు కార్యక్రమం విజయవంతంగా పూర్తికాగా, ఆదివారం ఇంటర్వ్యూ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ఓ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, అర్హత సాధించిన వారికి నియామక పత్రాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత ధైర్యంగా ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలని సూచించారు. ఉద్యోగం చిన్నదైనా సరే అనుభవాన్ని సంపాదించడం ఎంతో ముఖ్యమని, నైపుణ్యం మరియు అనుభవం భవిష్యత్తులో ఉన్నత అవకాశాలకు దారి తీస్తాయని అన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కుంభం ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. జాబ్ మేళా నిర్వహణలో విశేషంగా కృషి చేసిన కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డిని, వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళా అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు. అలాగే భువనగిరిలో యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగావకాశాలకు అవసరమైన శిక్షణ అందించేందుకు స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఐబీఎం ప్రతినిధులను ఎమ్మెల్యే కోరగా, వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఐబీఎం అసోసియేట్ డైరెక్టర్ ప్రసన్న నోరి, డైరెక్టర్ అభిరామ్, దీపిక వెంకటేష్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, అధికారులు, వాలంటీర్లు, ఉద్యోగార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కౌన్సిలర్ నుంచి కేంద్ర మంత్రి వరకు బండి సంజయ్ ఎదుగుదలపై అసూయతో దుష్ప్రచారం: మున్నూరుకాపు నేతల ఆగ్రహం



ప్రత్యేక స్థానం ఉందని, కావాలనే అపవాదులు మోపుతున్నారని విమర్శించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, "బండి సంజయ్ కుమార్ ఎదుగుదల అనేది సాధారణ రాజకీయ ప్రయాణం కాదు, ఇది బడుగు బలహీన వర్గాల ఆశయాలకు ప్రతీక. అలాంటి నాయకుడిని లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారాలు చేయడం వెనుక పెద్ద రాజకీయ అజెండా ఉంది" అని ఆరోపించారు. "సోషల్ మీడియా వేదికగా అబద్ధాలను ప్రచారం చేసి ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ మున్నూరుకాపు సమాజం అంత సులభంగా మోసపోదు. నిజం ఏదో ప్రజలు గుర్తిస్తారు" అని స్పష్టం చేశారు. "ఒక నాయకుడు ప్రజల మద్దతుతో ఎదిగితే అతన్ని అణచివేయడానికి ఇలాంటి కుట్రలు జరుగుతుంటాయి. ఇది కేవలం బండి సంజయ్‌పై దాడి కాదు, మున్నూరుకాపు సమాజ గౌరవంపై దాడి" అని వ్యాఖ్యానించారు. "ఈ దుష్ప్రచారాల వెనుక ఉన్న వారిని బయటపెట్టి చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు మేము వెనక్కి తగ్గము. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాం" అని హెచ్చరించారు. చివరగా, "మున్నూరుకాపుల ఐక్యతే మా బలం. ఎలాంటి కుట్రలైనా ఐక్యంగా ఎదుర్కొంటాం. బండి సంజయ్‌కు మా సంపూర్ణ మద్దతు కొనసాగుతుంది" అని తెలిపారు. తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస రావు, వర్కింగ్ కమిటీ సభ్యుడు బుక్కా వేణుగోపాల్ కూడా ఈ ఆరోపణలను ఖండిస్తూ, బండి సంజయ్ ఎదుగుదలను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా నరేంద్ర మోదీ సభ నేపథ్యంలో ఆయనపై బురదజల్లే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని మున్నూరుకాపు నేతలు హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం అపెక్స్ కన్వీనర్ చంద్రయ్య, క్రమశిక్షణ చైర్మన్ సుంకరి బాలకృష్ణ,అధికార ప్రతినిధి మంగళారపు లక్ష్మణ్, గ్రేటర్ అధ్యక్షులు ఆర్.వి. మహేందర్, అమరనాథ్, పద్మయ్య,తుమ్ శైలేష్, భాశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసు నిందితుడికి వారసత్వ హక్కు ఉండదు: సుప్రీంకోర్టు

**హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 25 ప్రకారం ఈ నిబంధన వర్తిస్తుందన్న కోర్టు**

**వారసత్వ హక్కును కోల్పోవడానికి నేరం రుజువు కావాల్సిన అవసరం లేదన్న ధర్మాసనం**

**ఒకరు చేసిన తప్పు నుంచి వారు లబ్ధి పొందకూడదనే సూత్రం ఆధారంగానే తీర్పు**




వారసత్వ హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు ఒక కీలకమైన తీర్పును వెలువరించింది. ఒక వ్యక్తి హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లయితే.. ఆ మృతుడి ఆస్తిని వారసత్వంగా పొందేందుకు అతడు అనర్హుడని తేల్చి చెప్పింది. మృతుడు రాసిన వీలునామాలో నిందితుడి పేరు ఉన్నప్పటికీ ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసింది. హిందూ వారసత్వ చట్టం, 1956లోని సెక్షన్ 25 ఆధారంగా ఈ తీర్పును వెలువరించింది. జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఒక వ్యక్తి హత్యకు పాల్పడినా లేదా దానికి సహకరించినా, ఆ మృతుడి ఆస్తిని పొందే హక్కును కోల్పోతారని సెక్షన్ 25 చెబుతోందని ధర్మాసనం గుర్తు చేసింది. ఈ నిబంధన వర్తించడానికి, హత్య కేసులో నేరం రుజువై శిక్ష పడాల్సిన (కన్విక్షన్) అవసరం లేదని కోర్టు తేల్చి చెప్పింది. "తప్పు చేసి దాని నుంచి ప్రయోజనం పొందడానికి ఎవరినీ అనుమతించకూడదు. ఈ సూత్రం ఆధారంగానే మా తీర్పు ఉంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసులో కే రఘునాథ్ అనే వ్యక్తి హత్య కేసులో ఒకరు నిందితుడిగా ఉన్నారు. అయితే, రఘునాథ్ తన ఆస్తిని ఆ నిందితుడికే చెందేలా వీలునామా రాశారని పేర్కొంటూ అతడు కోర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో తాను నిందితుడినన్న విషయాన్ని అతడు కోర్టుకు తెలపలేదు. ఈ వాస్తవాన్ని దాచిపెట్టడం కూడా తీవ్రమైన తప్పిదమని కోర్టు అభిప్రాయపడింది. ట్రయల్ కోర్టు ఈ పిటిషన్‌ను తిరస్కరించగా, హైకోర్టు అనుమతించింది. తాజాగా సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పును పక్కనపెట్టి ట్రయల్ కోర్టు నిర్ణయాన్ని సమర్థించింది. ఈ నిబంధన సహజ వారసత్వానికి, వీలునామా ద్వారా సంక్రమించే వారసత్వానికి కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది.

# ఇంటర్ అడ్మిషన్లపై గందరగోళానికి తెర.. యథాతథంగా ప్రవేశాలు!

**ఈ ఏడాదికి ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ యథాతథం**

**సాంకేతిక సమస్యల కారణంగా పాఠశాల విద్యలో విలీనం వాయిదా**

**సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష అనంతరం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**

**విలీనంపై కమిటీ అధ్యయనం, అసెంబ్లీలో చర్చించాకే తుది నిర్ణయం**

**అధికారుల పనితీరుపై సమీక్షలో అసహనం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి**

తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లపై నెలకొన్న గందరగోళానికి ప్రభుత్వం తెరదించింది. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను యథావిధిగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇంటర్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండటం, అడ్మిషన్లకు సమయం తక్కువగా ఉండటంతో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. పాఠశాల విద్య తర్వాత డ్రాపవుట్లను తగ్గించేందుకు, సీబీఎస్ఈ తరహాలో 11, 12 తరగతులను పాఠశాలల్లోనే నిర్వహించాలని విద్యా కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో ఇంటర్‌ను పాఠశాల విద్యలో విలీనం చేయాలని ప్రభుత్వం భావించింది. దీంతో ఇటీవల విడుదల చేసిన ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను బోర్డు రద్దు చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. విలీన ప్రక్రియకు సమయం పడుతుందని, అనేక సాంకేతిక సమస్యలు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. చివరి నిమిషంలో సమస్యల గురించి చెప్పడంపై అధికారుల తీరుపై సీఎం అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. కేవలం విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఈ ఏడాదికి పాత పద్ధతిలోనే అడ్మిషన్లకు అనుమతిస్తున్నట్లు స్పష్టం చేశారు. విలీన ప్రక్రియపై విస్తృతంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఎడ్యుకేషన్ పాలసీ కమిటీని సీఎం ఆదేశించారు. ఆ నివేదికపై శాసనసభలో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఊరట లభించింది. ఈ నిర్ణయం పట్ల ఇంటర్ విద్యా జేఏసీ, ప్రైవేట్ జూనియర్ కాలేజీల యాజమాన్యాల సంఘం హర్షం వ్యక్తం చేశాయి.

# ఉత్తరాఖండ్‌లో ఆరెంజ్ అలర్ట్ జారీ

**ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్రికులకు ప్రభుత్వం హెచ్చరిక**

**మే 12, 13 తేదీల్లో భారీ వర్షాల నేపథ్యంలో ఆరెంజ్ అలర్ట్ జారీ**

**వాతావరణం కుదుటపడ్డాకే ప్రయాణం మంచిదని అధికారుల సూచన**

**యాత్రికుల భద్రతకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడి**

**విపత్తు హెచ్చరికల కోసం కొత్త సెల్ బ్రాడ్‌కాస్ట్ వ్యవస్థ ప్రారంభం**



చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులు, పర్యాటకులకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించడంతో ఈ నిర్ణయం తీసుకుంది. మే 12, 13 తేదీల్లో ప్రతికూల వాతావరణం ఉండొచ్చని అంచనా వేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో గఢ్వాల్ డివిజనల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే యాత్రికులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. యాత్రకు బయలుదేరే ముందు, ప్రయాణ సమయంలో వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. "మే 12, 13 తేదీల్లో వాతావరణం సున్నితంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రయాణ ప్రణాళికలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైతే, వాతావరణం సాధారణ స్థితికి వచ్చాక ప్రయాణిస్తే మరింత సౌకర్యంగా ఉంటుంది. యాత్ర సురక్షితంగా సాగేందుకు స్థానిక, జిల్లా అధికారుల సూచనలు పాటించాలి," అని ఆయన కోరారు. చార్‌ధామ్ యాత్రను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేశామని పాండే భరోసా ఇచ్చారు. ఇటీవలే, విపత్తుల సమయంలో ప్రజలను వేగంగా అప్రమత్తం చేసేందుకు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ కలిసి 'సెల్ బ్రాడ్‌కాస్టింగ్ సిస్టమ్'ను విజయవంతంగా పరీక్షించాయి. ఈ టెక్నాలజీ ద్వారా ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని నిర్దిష్ట ప్రాంతాల్లో ఉన్న మొబైల్ వినియోగదారులందరికీ ఒకేసారి హెచ్చరిక సందేశాలు పంపే వీలు కలిగింది. ఈ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలకు ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కృతజ్ఞతలు తెలిపారు.



# ఎర్రవెల్లిలో 12న బీఆర్ఎస్ కీలక సమావేశం పార్టీ బలోపేతంపై చర్చ

ఎర్రవెల్లి: వాయిస్ టుడే : ఈనెల 12వ తేదీ (మంగళవారం) మధ్యాహ్నం 2 గంటలకు ఎర్రవెల్లి నివాసంలో బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన కీలక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనసభ మరియు శాసనమండలి పక్షాల ఉప నాయకులు పాల్గొననున్నారు. సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు కార్యక్రమం, పార్టీ ఇన్చార్జిల నియామకం, అలాగే పార్టీని కేడర్ స్థాయిలో మరింత బలోపేతం చేసే వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. అలాగే రాబోయే రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై కూడా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.



# తిరుమలలో హెవీ రష్... కృష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు క్యూలైన్లు

**ఆదివారం కావడంతో తిరుమలలో భారీగా పెరిగిన భక్తుల రద్దీ**

**శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం**

**వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండిపోయిన వైనం**

**శనివారం శ్రీవారిని దర్శించుకున్న 81,512 మంది భక్తులు**

**హుండీ ద్వారా రూ. 3.23 కోట్ల ఆదాయం**

తిరుమల క్షేత్రంలో భక్తుల రద్దీ అధికంగా కొనసాగుతోంది. ఆదివారం కావడంతో శ్రీవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు చేరుకున్నారు. దీంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. భక్తుల క్యూలైన్లు కాంప్లెక్స్ వెలుపల కృష్ణతేజ అతిథి గృహం వరకు విస్తరించాయి. ప్రస్తుతం శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ సమయం వర్తిస్తుందని పేర్కొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా, దర్శనానికి వచ్చే వారు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇక శనివారం (మే 9) ఒక్కరోజే 81,512 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 38,988 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ. 3.23 కోట్ల ఆదాయం లభించినట్లు టీటీడీ వెల్లడించింది.

# డీఎంకే శాసనసభాపక్ష నేతగా ఉదయనిధి స్టాలిన్



తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య మార్పుల నేపథ్యంలో డీఎంకే పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ యువజన విభాగం కార్యదర్శి, ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్‌ను డీఎంకే శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంది. శాసనసభ్యుల ప్రమాణస్వీకారానికి ఒకరోజు ముందు ఆదివారం ఈ ప్రకటన వెలువడింది. ఉపనేతగా సీనియర్ నేత కేఎన్ నెహ్రూ, పార్టీ విప్‌గా ఈవీ వేలును నియమించారు. ఇటీవల ముగిసిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ సంపూర్ణ మెజారిటీ లభించలేదు. 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోలేకపోయింది. ఈ క్రమంలో డీఎంకే కూటమిలోని పార్టీల మద్దతును టీవీకే కోరింది. దీంతో డీఎంకే కూటమి నుంచి బయటకు వచ్చిన కాంగ్రెస్, టీవీకేకు మద్దతు ప్రకటించింది. ఆ తర్వాత సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీలు కూడా నటుడు సి.జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతు ఇస్తున్నట్టు తెలిపాయి. దీంతో 234 స్థానాల అసెంబ్లీలో విజయ్ సులభంగా మెజారిటీ సాధించి, ఆదివారం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో మే 7న డీఎంకే అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన ఎమ్మెల్యేలతో సమావేశం జరిగింది. కూటమిని వీడిన కాంగ్రెస్‌ను విమర్శిస్తూ తీర్మానం చేయడంతో పాటు, భవిష్యత్తులో అన్ని రాజకీయ నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని స్టాలిన్‌కు అప్పగిస్తూ మరో తీర్మానాన్ని ఆమోదించారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానుండటంతో, ప్రతిపక్షంలో ఉన్న డీఎంకే తమ శాసనసభాపక్ష కార్యవర్గాన్ని ప్రకటించింది.

# ఢిల్లీ, అస్సాం పర్యటనకు సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు, రేపు ఢిల్లీ, అస్సాం రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటనలో ఆయన పలు కీలక సమావేశాల్లో పాల్గొననున్నారు. వివరాల్లోకి వెళ్తే, ఈరోజు ఉదయం చంద్రబాబు ఢిల్లీకి బయల్దేరి వెళ్తారు. అక్కడ 11.30 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఆ తర్వాత పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమవుతారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అనంతరం, సాయంత్రం 4 గంటలకు హోటల్ తాజ్ ప్యాలెస్‌లో జరిగే భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) వార్షిక సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారు. ఆ తర్వాత ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్. మహేంద్రదేవ్, నీతి ఆయోగ్ సభ్యులతో కూడా ఆయన భేటీ కానున్నారు. రాత్రికి ఢిల్లీలోనే బస చేసి, మంగళవారం ఉదయం అక్కడి నుంచి గువాహటికి వెళ్తారు. అస్సాం నూతన ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చంద్రబాబు హాజరవుతారు. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత ఆయన తిరిగి అమరావతికి బయల్దేరి వస్తారు.

# పేదలకు ఆరోగ్య భద్రతను ఇచ్చేది సీఎం సహాయ నిధి: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ నేత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ.33,17,500/- విలువ గల 103 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది:125 డివిజన్ కు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు సుమారు ?2,95,500 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ లు పాల్గొనగా..

126 డివిజన్ కు చెందిన 10 మంది లబ్ధిదారులకు సుమారు 3,37,500 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, మాజీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు సాజిద్, బ్రహ్మానంద చారి పాల్గొనగా..127 డివిజన్ కు చెందిన 11 మంది లబ్ధిదారులకు సుమారు 3,76,500 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్ లు పాల్గొనగా.128 డివిజన్ కు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు సుమారు 2,81,000 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మక్సూద్ అలీ, బసవరాజు, ఆకుల ప్రభాకర్ గుప్తా, కేపి. వెంకటేష్, కర్నెకంటి మల్లేష్, సామ్రాట్ లు పాల్గొనగా....

129 డివిజన్ కు చెందిన 14 మంది లబ్ధిదారులకు సుమారు 4,68,500 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మాజీ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, ప్రభుదాస్, అను పాల్గొనగా 130 డివిజన్ కు చెందిన 6 మంది లబ్ధిదారులకు సుమారు 1,76,000 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్ ముదిరాజ్ పాల్గొనగా.131 డివిజన్ కు చెందిన 12 మంది లబ్ధిదారులకు సుమారు 2,43,000 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, నార్లకంటి బాలయ్య, ఎండి. నసీరుద్దీన్, రమణా రెడ్డి, రాకేష్ జాలిగం, మధుకర్ రెడ్డి లు పాల్గొనగా...132 డివిజన్ కు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు సుమారు 2,02,500 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ కిషన్ రావు, సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, సమ్మయ్య నేత, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, జోయెల్, సృజన్ లు పాల్గొనగా. నిజాంపేట, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన 17 మంది లబ్ధిదారులు సుమారు 6,17,000 వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, మాజీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఆగం రాజు మాజీ కౌన్సిలర్ జక్కుల క్రిష్ణ యాదవ్, అలుగారి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, సీనియర్ నాయకులు బండారి మహేష్, వీరేష్, సద్దాం లు పాల్గొని లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన యండమూరి గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

కుత్బుల్లాపూర్ మే 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని వారి నివాసంలో గాజులరామారం డివిజన్ పరిధిలో గల యండమూరి గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సుమన్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ యొక్క కాలనీలలో నెలకొన్న మౌలిక వసతుల కల్పనపై కృషి చేస్తానని అదేవిధంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మరియు వారి కార్యవర్గ సభ్యులందరూ కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందించి కాలిని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు, అదేవిధంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి మరియు వారి కార్యవర్గ సభ్యులందరికీ వారు శుభాకాంక్షలు అభినందనలు తెలియపరిచారు. అదేవిధంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న అంతర్గత డ్రైనేజీ మరియు వీధి దీపాల సమస్య, అంతర్గత సీసీ రోడ్లు వంటి సమస్యలను వారు శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు, దీంతో వారు సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుమన్ రెడ్డి మరియు వెంకట్ రెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లేష్, రాజేందర్, అంజిరెడ్డి, భీమారెడ్డి, వై ఎఫ్ సి ఏ అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

## బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూరారం రాజీవ్ గృహకల్పలో 36వ ఉచిత వైద్య శిబిరం



కుత్బుల్లాపూర్ మే 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ రాజీవ్ గృహకల్పలో బి కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 36 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రోటోకాల్ ఒ కోఆర్డినేటర్ కమిటీ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకోవాలని అన్నారు. వైద్యంతో పాటు పేద మధ్యతరగతి పిల్లలకు విద్యకు ఎలాంటి ఇబ్బందులున్న బి కే ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. కాలనీ ప్రజలకు సమస్యలు ఏమైనా ఉంటే సమస్య పరిష్కారమయ్యే వరకు అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని తెలియజేశారు మాకు సహకరిస్తున్న సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందానికి బిగ్ న్యూస్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సాదు యాదవ్ నరసింహారెడ్డి గజేంద్ర ప్రజా గాయకుడు శంకర్ శ్రీశైలం యాదవ్ అరుణ్ రెడ్డి జగన్ ముదిరాజ్ మరియు రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో చెరువులో పడి యువకుడు మృతి

నాగారం, మే 10:-(వాయిస్ టుడే): కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం మత్తులో చెరువులో పడి యువకుడు మృతి చెందినట్లు కీసర పోలీసులు తెలిపారు. ఈ నెల 9వ తేది శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మదాని గౌరవ్ దత్తా (17) ఇంటర్మీడియట్ విద్యార్థి, తన స్నేహితులు దారా కార్తికేయ, మరియు దేవరాజ్ హన్స్రాజ్ తో కలిసి యద్గారిపల్లి దగ్గర అండర్ ది మూన్ (యుటిఎం)కి వెళ్లి మద్యం సేవించి ఆ తరువాత కార్తికేయ, దేవరాజు హన్స్రాజ్, మదాని గౌరవ్ దత్తా లు అక్కడ చెరువులోఈత కొట్టేందుకు చెరువులోకి వెళ్ళగా, ప్రమాదవశాత్తు మదాని గౌరవ్ దత్తా నీటిలో మునిగి చనిపోయాడని కీసర సిఐ అర్కపల్లి ఆంజనేయులు తెలిపారు. ఈ విషయంలో మృతుడు తల్లి మదాని రేఖ మల్లికార్జున నగర్, మల్కాజిగిరి ఇచ్చిన పిర్యాదు మేరకు కీసర పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా గుంజ రేణుక నియామకంపై మనికేశ్వరి నగర్‌లో ఘన సంబరాలు



సికింద్రాబాద్, (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా గుంజా రేణుకను రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నియమించడంపై సీతాఫల్‌మండి డివిజన్ మాణిక్యేశ్వరి నగర్ కమాన్ వద్ద వడ్డే ఓబన్న ఉత్సవ కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శి గండికోట కుమార్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆధం సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై గండికోట కుమార్ తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని పాదయాత్రలు చేస్తూ ఒక్కొక్కటిగా తీర్చేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా సీతాఫల్మండి లోని ప్రభుత్వ కళాశాల పనులను వేగవంతం చేసేందుకు ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలవడం జరిగిందన్నారు. కళాశాల పనుల నిమిత్తం 30 కోట్లు నిధులు త్వరలో మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. అనంతరం గండికోట కుమార్ మాట్లాడుతూ వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వడ్డెరలను కేవలం ఓట్ల కోసమే ఉపయోగించుకున్నారని, వారి సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే వడ్డెర కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ బోదాసు నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్, గణేష్, బొంతు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## తార్నాక వాకర్స్ సమావేశంలో ఘనంగా మోహన్రావు జన్మదిన వేడుకలు

నాచారం (వాయిస్ టుడే): తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యునిటీ హాల్లో ఆదివారం తార్నాక వాకర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డా.పి. మోహన్రావు బర్త్ డేను పురస్కరించుకుని వాకర్స్ ఆధ్వర్యంలో మోహన్రావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి మోహన్రావు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రామ్మోన్రెడ్డి, రామేశ్వర్రావు, సుజాత, తదితరులున్నారు.



## వైభవంగా సాగుతున్న హేమాద్రి వెంకటేశ్వరస్వామి ప్రతిష్ఠ ఉత్సవాలు

నాగారం, మే 10:-(వాయిస్ టుడే): రాంపల్లి దాయర వెంకీలోని గుట్ట హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. స్వామి వారి కల్యాణానికి పట్టు వస్త్రాలను శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులు స్వామివారికి సమర్పించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు, చిత్రపటంతో వారి వేద ఆశీర్వచనం అందజేశారు.



## లేబర్ కోడ్స్ అమలుకు కేంద్ర రూల్స్ కాపీలు దగ్ధం

నాగారం, మే 10:-(వాయిస్ టుడే): చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో లేబర్ కోడ్స్ అమలు చేయాలని కేంద్రం రూపొందించిన రూల్స్ కాపీని ఆదివారం దగ్ధం చేసి కార్మికులు నిరసన తెలిపారు. చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు, గండూరి ఫుడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి. రవీందర్ రెడ్డి, కార్మికులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు అందజేత



నాగారం, మే 10:-(వాయిస్ టుడే): కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ తటాకంవెంకటేష్ దంపతులు వెంకులోనిగుట్టలోని హేమాద్రి వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం దర్శించుకుని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

## నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బీఆర్ఎస్ నాయకుడు మురళీ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్ మే 10(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ , భౌరంపేట్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా దుండిగల్ సర్కిల్ , భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారికి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పెద్దమ్మ గుడి ఆలయం మొదటి వార్షికోత్సవ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న కొలుకుల జైహింద్

కుత్బుల్లాపూర్ మే 10(వాయిస్ టుడే): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో భూదేవి హిల్స్ లో శ్రీ శ్రీ పెద్దమ్మ గుడి ఆలయము మొదటి వార్షికోత్సవ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న కొలుకుల జైహింద్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు అమ్మవారి కృప కటాక్షాలతో జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో. పెద్దమ్మ గుడి వ్యవస్థాపకులు బాలకృష్ణ . నాయకులు. విట్టల్ ముదిరాజ్. రామకృష్ణ విష్ణువర్ధన్ శ్రీనివాస్. కేవీ రాజు.. కృష్ణ. శివకుమార్ తిరుపతిరావు దినేష్ సింగ్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
సోమవారం 11 మే 2026

# కులం పేరిట దోపిడీని ప్రశ్నించే సాహిత్యమే సామాజిక మార్పుకు ఆయుధం

### విశ్రాంత డీజీపీ డా. జె. పూర్ణచంద్రరావు




సికింద్రాబాద్, మే 10 (వాయిస్ టుడే ప్రతినిధి): కులం పేరిట జరుగుతున్న దోపిడీ, వివక్షలను ప్రశ్నించే సాహిత్యమే సమాజ మార్పుకు నిజమైన ఆయుధమని విశ్రాంత డీజీపీ డా. జె. పూర్ణచంద్రరావు అన్నారు. చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో బీసీ కవితాభేరి ఆధ్వర్యంలో నిర్వహించిన కవుల సమావేశంలో ఆయన పాల్గొని బీసీ సాహిత్యం -- సామాజిక చైతన్యం పై ప్రసంగించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, విశ్రాంత ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, సంగెం సూర్యారావు, చెన్నా రామారావు, విశ్రాంత డీఈవో విజయ్‌కుమార్, బడే సాబ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. జె. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ..తెలుగు సాహిత్యం క్రమంగా ప్రజల జీవన వాస్తవాలకు దూరమైందని, బీసీ జనుల జీవితం ప్రధాన సాహిత్య ప్రవాహంలో సరైన స్థానం పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాషపై సంస్కృత ప్రభావం పెరగడంతో పల్లె పదాలు, జానపద భాష కనుమరుగవుతున్నాయని అన్నారు. "తెలుగు మహాభారతం పేరుతో వచ్చిన రచనల్లో కూడా తెలుగు కంటే సంస్కృత పదాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రజల భాషను పండిత భాష మింగేసింది" అని వ్యాఖ్యానించారు. భక్తి సాహిత్యం, భావకవిత్వం, తరువాతి సినిమా సంస్కృతి ప్రజలను పల్లె వాస్తవాల నుంచి దూరం చేశాయని పేర్కొన్నారు. ఒకప్పుడు పల్లెల్లో వినిపించిన పని పాటలు, జానపద గేయాలు నశించిపోయాయని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం తెలుగు సాహిత్యానికి కొత్త శక్తినిచ్చినా, సమాజాన్ని పట్టిపీడిస్తున్న కుల వివక్ష, కులదోపిడీ అంశాలు ప్రధాన సాహిత్య ప్రవాహంలో బలంగా ప్రతిబింబించలేదన్నారు.

ప్రజల భాషలో మాట్లాడిన గద్దర్ వంటి కళాకారులు ప్రజల హృదయాలకు చేరువయ్యారని కొనియాడారు. "శ్రీశ్రీ విప్లవ కవిత్వాన్ని తెచ్చాడు. గద్దర్ ప్రజల భాషను ఉద్యమంగా మలిచాడు. కానీ కులదోపిడీపై గద్దర్ స్థాయి ప్రజా శక్తితో మాట్లాడే గొప్ప స్వరం ఇంకా రావాలి" అని అన్నారు. బహుజన సాహిత్యం అంటే కేవలం బీసీల గురించి రాయడం కాదని, అణగారిన వర్గాల ఆత్మగౌరవం, కూలీల జీవితం, పల్లె సంస్కృతి, సామాజిక వివక్షలను సాహిత్య కేంద్రంగా మలచడమేనని స్పష్టం చేశారు. "జనం మాట... జనం పాట... జనం బాధ... ఇవే సాహిత్యానికి కేంద్రం కావాలి" అని పిలుపునిచ్చారు. కులవ్యవస్థను సమర్థించే సనాతన ధర్మం పేరిట వచ్చే సాహిత్యం వెనుకబడిన వర్గాలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు, రచయితలు, సాహితీవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలు.. నిరుపేద ప్రజలకు ఎంతో ఉపయోగకరం

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- చిలుక నగర్ డివిజన్ పరిధిలోని కల్యాణ పూరి కమ్యూనిటీ హాల్ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేర్ధం భాస్కర్ నిర్వహించిన చిలుక నగర్ డివిజన్ పరిధిలోని కల్యాణ పూరి కమ్యూనిటీ హాల్ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేర్ధం భాస్కర్ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు పాల్గొని, ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి మందులు కళ్లజోళ్లు ఉచితంగా అందజేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య సేవలు చేరువవుతాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని వైద్య శిబిరాలను నిర్వహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, సేవా సంస్థ ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీరామ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి:- శ్రీరామ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యమైనదని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కాలనీల్లో నివసించే ప్రజలు సులభంగా వైద్య సేవలు పొందేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని సూచించారు.ఈ హెల్త్ క్యాంప్‌లో రక్తపోటు ( బిపి ), ర్యాండమ్ బ్లడ్ షుగర్ ( జి ఆర్ బిఎస్ ), ఎత్తు & బరువు, ఉష్ణోగ్రత పరీక్షలు, ఈసీజీ డెంటల్ చెకప్, కంటి పరీక్షలు మరియు జనరల్ ఫిజీషియన్ సేవలు అందించబడ్డాయి. వైద్య నిపుణులు ప్రజలకు ఆరోగ్య సూచనలు కూడా అందించారు.కార్యక్రమంలో కాలనీ నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందారు. నిర్వాహకులు మరియు వైద్య బృందానికి ఎమ్మెల్యే గారు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు కాలనీ నివాసులు పాల్గొన్నారు.



## నాచారం హెచ్ఎంటి డివిజన్ నుండి మోడీ సభకు భారీగా తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు

### పోతదాని గోపాల్ గౌడ్

నాచారం (వాయిస్ టుడే):సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో విశ్వగురు, ప్రపంచ నాయకుడు, జన నేత దేశ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు నాచారం ష్ర్రవ్ నగర్ డివిజన్ నుండి భారీ సంఖ్యలో తరలి వెళ్తున్న స్థానిక మహిళలు యువకులు, నాయకులు, కార్యకర్తలు. జిల్లా అధికార ప్రతినిధిపోతగాని గోపాల్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, యోగేశ్వర్ రెడ్డి, గడ్డం రాజిరెడ్డి, గంధ మల్ల గోపి, మోరా నరసింహారెడ్డి, రమేష్, సురేందర్, శేఖర్ గుప్తా, వేణుగోపాల్, క్రాంతి కుమార్, పోతగాని విజయలక్ష్మి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాని, కళావతి, పార్వతి, మీరా, సంగీత, స్వాతి, ప్రియా, కల్పన మరియు మిగతా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చదివి వెళ్లారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" పేరుతో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం




నాచారం (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" పేరుతో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగం గా నాచారంలో పలుచోట్ల పేరుకపోయిన మట్టి కుప్పలను, చెత్తకుప్పలను వ్యర్థాలను తొలగించారు. నాచారం లో పలు కాలనీలలో రోడ్లపై చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం వల్ల రోడ్లు, కాలనీల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది, దీనివల్ల దోమలు, ఈగలు పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాలు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డికి నాచారం డివిజన్ కాంగ్రెస్ నేతలు విజ్ఞప్తి చేయడంతో ఆయన మున్సిపల్ అధికారులకు సూచించడంతో గత రెండు రోజులుగా నాచారం డివిజన్ లో మున్సిపల్ సిబ్బంది రోడ్లపై పేరుకపోయిన మట్టి కుప్పలను , వ్యర్థాలను తొలగించారు.

## కాంగ్రెస్ సర్కారులో ప్రభుత్వ పాఠశాలలకు మంచి రోజులు

**రూ.1011(వెయ్యి 11 కోట్లు) కోట్లతో పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలు**

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి**

**సీఎం రేవంత్‌రెడ్డికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(సీయూఆర్ఈ) పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి రూ.1011 కోట్ల నిధులను కేటాయించారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.11 పాఠశాలలో సమగ్ర పాఠశాల సముదాయ భవనాల నిర్మాణం, 17 పాఠశాలల అభివృద్ధికి, 164 ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఈ నిధులను మంజూరు చేసినట్టుగా చెప్పారు.దీనిలో భాగంగానే 17 పాఠశాలల అప్‌గ్రేడేషన్‌కు రూ.364 కోట్ల నిధులను కేటాయించగా వీటిలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి 3 పాఠశాలలు ఎంపిక చేసినట్టుగా చెప్పారు. ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.18 కోట్లు, కుషాయిగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.17.10 కోట్లులి మొత్తం లిరూ.37.10 కోట్లలి నిధులతో పనులను చేపట్టనున్నట్టుగా చెప్పారు.

**పాలాభిషేక కార్యక్రమాలు:** ఈసీఐఎల్ చౌరస్తా: సోమవారం(11.05.2026) ఉదయం 9 గంటలకు, ఉప్పల్ చౌరస్తా: సోమవారం ఉదయం 9:30గంటలకు మన నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.40 కోట్ల నిధులను సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించి నందుకు.. కృతజ్ఞతగా సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకాలను చేయాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

### సిపిఐ (ఎం)రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

సికింద్రాబాద్, మే 10 (వాయిస్ టుడే ప్రతినిధి): బీజేపీ నాయకులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఒక మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. భగీరథ్‌పై ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం కాకుండా హోంశాఖ, డీజీపీ ఈ కేసు విషయంలో కఠినంగా వ్యవహరించాలని, తక్షణమే అరెస్ట్ చేసి, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటన విడుదల చేశారు. వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన బాధితురాలి కుటుంబంపైనే కరీంనగర్‌లో అక్రమంగా కేసులు బనాయించారన్నారు. నిందితుడి వేధింపులు, పోలీసుల వేధింపులు తట్టుకోలేక బాలిక రెండుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందనీ చెప్పారు. భగీరథ్ పై గతంలోనూ మహేంద్ర యూనివర్సిటీలో ర్యాగింగ్ వంటి కేసులు ఉన్నాయన్నారు. బండి సంజయ్ తన రాజకీయ, అధికార బలంతో కేసును ఉపసంహరించుకోవాలంటూ బాధితులపై దాడులు జరిపే అవకాశం ఉందనీ, కేసును పక్కదోవ పట్టించే పరిస్థితి కనపడుతున్నదనీ, తక్షణమే బాధితురాలు, ఆమె కుటుంబానికి పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తూ, బాలిక కుటుంబంపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు.




## రాజ్యసభ మాజీ సభ్యులు వి హనుమంతరావు జనగణనలో బీసీల పోరాటానికి ప్రభుత్వ విప్పు బీర్ల అయిలయ్య మద్దతు

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..వాయిస్ టుడే ప్రతినిధి):- దేశవ్యాప్త జనగణనలో బీసీలకు ప్రత్యేకంగా కులవారీ గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు అంబర్‌పేట లోని తన నివాసంలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు.ఈ మహత్తర ఉద్యమానికి వి హనుమంతరావు ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిసి, దీక్షలో పాల్గొని మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశ జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరగాలంటే బీసీ జనగణన అత్యవసరమని పేర్కొన్నారు. బీసీల అసలు జనాభా లెక్కలు వెలుగులోకి వస్తేనే వారికి రావాల్సిన హక్కులు, అవకాశాలు, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.వి హనుమంత రావు చేస్తున్న ఈ గొప్ప ఉద్యమానికి బీసీ సమాజం మద్దతు తెలియజేస్తుందని. హనుమంతరావు వెంట మేమంతా ఉంటామని అన్నారు.బీసీ వర్గాల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ జనగణన చేపట్టి వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



## తార్నాక నుండి ప్రధాని సభకు బయలుదేరిన మహిళ కార్యకర్తలు

సికింద్రాబాద్, మే 10 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన ప్రధాని మోదీ సభకు తార్నాక నుండి మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ పిలుపుమేరకు మోడీ సభకు వెళ్లే మహిళల కోసం సామాజిక కార్యకర్త, బిజెపి నాయకులు శ్రీరామ్ వెంకటేష్ రెండు బస్ లను ఏర్పాటు చేశాడు. శ్రీరామ్ వేదిత ఆధ్వర్యంలో మహిళ కార్యకర్తలు పెద్ద ఎత్తున సమీకృతమై సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు రావడం సంతోషకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతమైన అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## దేవాలయాలు క్రమశిక్షణ భక్తిని పెంపొందించే ఆధ్యాత్మిక కేంద్రాలు

### దేవాలయాల అభివృద్ధికి సహకారం అందిస్తున్నా: ఎమ్మెల్యే ముఠాగోపాల్



సికింద్రాబాద్, మే 10 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతీయ సంస్కృతిలో దేవాలయాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కావనీ, అవి శాంతి, క్రమశిక్షణ భక్తిని పెంపొందించే ఆధ్యాత్మిక కేంద్రాలు అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. గాంధీనగర్ సిద్ధంశెట్టి అపార్ట్మెంట్స్ ఆవరణలో ఉన్న బంగారు పోచమ్మ దేవాలయం పునర్ నిర్మించారు. ఈ సందర్భంగా ఆదివారం శిఖర ప్రతిష్ట మహోత్సవం, ప్రత్యేకపూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ సరోజ దంపతులు. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ముఠా జయసింహ లుహాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉన్న అనేక దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కన్వీనర్ ముఠా నరేష్, చైర్మన్ మనీ అధ్యక్షుడు బసవరాజ్, కార్యదర్శి జితేంద్ర , ట్రెజరర్ లక్ష్మి ,జాయింట్ సెక్రెటరీ ప్రసన్న,ఆర్గనైజర్ సుబ్బరాయుడు, విజయ్ మురళి మనోహర్, గాంధీనగర్ డివిజన్ పార్టీ మాజీ అధ్యక్షుడు డివిజన్ అధ్యక్షులు రాకేష్ ,కార్యదర్శి శ్రీకాంత్, దేవేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వనం వారి ఆత్మీయ సమ్మేళనం



హైదరాబాద్, మే 10: హయత్ నగర్ లోని ధనంజయ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఆదివారం వనం కుటుంబీకుల వనం వారి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల పండగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వనం కుటుంబీకులు కుల బంధవులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకొని పరిచయాలు చేసుకొని వారి అభిమానాన్ని ఆత్మీయతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేతకు సంబంధించి మహిళలు పురుషులు హ్యాండ్లూమ్ వాక్ లో పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా మాతృ దినోత్సవ సందర్భంగా మాతృమూర్తులు అందరికీ సత్కరించుకోవడం జరిగింది. రాబోవు ఫాదర్స్ డే ను పురస్కరించుకొని తండ్రులందరినీ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్కీ డిప్ విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులను అందజేయడం జరిగింది. వనం వారందరూ జాతీయ గీతాలు భక్తిశ్రద్ధలతో ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వనం జయశ్రీ, వనం శ్రీ సరిత, వ్యాఖ్యతలుగా వ్యవహరించడం జరిగింది. వనం సుమన్, వనం విశ్వనాథం, వనం దుశ్యాంతల, వనం జయరాజ్, వనం పద్మనాభం, వనం మహేష్, వనం వంశీకృష్ణ, వనం యాదగిరి, వనం చంద్రమౌళి, వనం శ్రీనివాస్, వనం సిరివెన్నెల, వనం నర్మదా తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## భట్రాజ్ ఫెడరేషన్ చైర్మన్‌గా చక్రహరి బాలరాజు నియామకం

హైదరాబాద్, మే 10: కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీ కష్టసుఖాల్లో అండగా నిలిచిన గాంధీభవన్ చక్ర హరి బాలరాజుకు తెలంగాణ ప్రభుత్వం అత్యున్నత గౌరవాన్ని అందించిందని తెలంగాణ జర్నలిస్టు సంఘాల జేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ పేర్కొన్నారు. తెలంగాణ భట్రాజ్ సమాజానికి గర్వకారణంగా చక్ర హరి బాలరాజ్ నియామకమన్నారు. కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్‌గా చక్ర హరి బాలరాజును నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని జీవితాంతం పార్టీ సిద్ధాంతాలకే కట్టుబడి పనిచేసిన నాయకుడు చక్ర హరి బాలరాజ్ అని, గాంధీభవన్ చక్ర హరి బాలరాజ్ అనే పేరు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందని కీర్తి సంతోష్ రాజ్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాత్రమే కాకుండా ఇతర పార్టీల నాయకులు కూడా చక్ర హరి బాలరాజ్ పేరు చెబితే ముందుగా గాంధీభవన్ బాలరాజ్ అనే పేరే గుర్తుకు వస్తుందని అన్నారు. పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా క్రమశిక్షణతో, నిష్ఠతో పూర్తి చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి బాలరాజ్ అని కొనియాడారు. కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర నాయకత్వం వరకు చక్ర హరి బాలరాజును గుర్తుపట్టని కాంగ్రెస్ నాయకుడు లేరని పేర్కొన్నారు. ఇలాంటి అంకితభావం గల నాయకుడిని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆశీర్వాదాలతో భట్రాజ్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమించడం భట్టరాజ్ సమాజానికి గర్వకారణమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని విశ్వసించి పార్టీ కోసం కష్టపడిన వారిని కాంగ్రెస్ ఎప్పటికీ మర్చిపోదని, బాలరాజ్ నియామకం అందుకు నిదర్శనమని ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా యావత్ భట్రాజ్ సంఘం తరపున సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్రాజు సంఘం రాష్ట్ర నాయకులు సమిదేశి ముత్యాలరాజు, అంబటి బాపిరాజు, జొన్నలగడ్డ మూర్తి రాజు, బిరుద రాజు వెంకట్ రాజు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ నగర్‌లో భారీ హెల్త్ క్యాంప్ - 300 మందికి వైద్య పరీక్షలు



కూకట్‌పల్లి: మే 10(వాయిస్ టుడే): కేపీహెచ్‌బీ కాలనీ వసంత్ నగర్ డివిజన్ సర్దార్ పటేల్ నగర్ కాలనీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయి బాబు చౌదరి సతీమణి, కీర్తిశేషులు మందలపు రోజా రాణి మూడవ వర్ధంతి సందర్భంగా మందలపు రోజా రాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ వారి సహకారంతో డాక్టర్ సోమశేఖర రావు నేతృత్వంలో ఈ శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో బీపీ, 2డి ఏకో, ఫైబ్రో స్కాన్, జీఆర్‌బీఎస్, ఈసీజీ, కంటి పరీక్షలు, బరువు, ఎస్పీఓ2, పల్స్ రేట్ వంటి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 300 మంది కాలనీవాసులు ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, పీసీసీ వైస్ ప్రెసిడెంట్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకొని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. మందలపు సాయి బాబు చౌదరి ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తూ పేదల కోసం సేవా కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో మమేకమై పనిచేస్తానని బండి రమేష్ స్పష్టం చేశారు. డాక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ లివర్ ఆరోగ్యం ప్రతి వ్యక్తికి ఎంతో ముఖ్యమని, ఫ్యాటీ లివర్ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశముందని హెచ్చరించారు. ఆరు నెలలకు ఒకసారి ఫైబ్రో స్కాన్ చేయించుకొని వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొబ్బిశెట్టి దినేష్, గంధం రాజు, గాలి బాలాజీ, ప్రవీణ్, కిలారి బాబు, చాలా శీను, కొల్లి సత్యనారాయణ, మన్నే సుబ్రహ్మణ్యం, కాజా నవీన్, సిరిపురం మధు, దొప్పలపూడి రత్నాకర్, రేఖ, సత్య, ఉప్పలపాటి రాణి, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎంఎం ఎంపీ మహువ మజికి ఎంపీ వద్దిరాజు చీర బహుకరణ



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సహచర ఎంపీ మహువ మజికి చీర బహుకరించారు. జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం)కు చెందిన రాజ్యసభ సభ్యురాలు మహువ మజి తన కుమారుడు సోంవిట్ మజితో కలిసి హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శనివారం వారిని తన నివాసానికి ఆహ్వానించి ఆతిథ్యమిచ్చి చీర బహుకరించారు. కొద్దిసేపు వారు దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు.



## మోదీ సభకు కూకట్‌పల్లి నుంచి జనసంద్రం - వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

కూకట్‌పల్లి: మే 10(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన మహా బహిరంగ సభకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు పదివేల మంది కార్యకర్తలు, అభిమానులు బస్సులు, కార్లు, మోటార్ సైకిళ్లతో భారీ కాన్వాయ్‌గా సభకు చేరుకున్నారు. సభకు హాజరైన కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసి, ప్రతి ఒక్కరిని సురక్షితంగా సభా ప్రాంగణానికి తరలించే బాధ్యతను వడ్డేపల్లి రాజేశ్వరరావు సమర్థవంతంగా నిర్వహించారు. సభలో పాల్గొన్న కార్యకర్తలు ప్రధాని మోదీ ప్రసంగాన్ని శ్రద్ధగా విని సభ విజయవంతానికి సహకరించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, ప్రపంచ దేశాలకు భారత్ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పలు నిధులు, ప్రాజెక్టులు అందిస్తోందని, ప్రజల సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కూకట్‌పల్లి ప్రజలు, బీజేపీ కార్యకర్తలు మోదీపై ఉన్న విశ్వాసంతో భారీగా సభకు హాజరయ్యారని, "దేశం కోసం మోదీ... మోదీ కోసం మనం" అనే నినాదాలతో ఉత్సాహంగా సభలో పాల్గొని విజయవంతం చేశారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.



## యువత విద్యార్థులు క్రీడలపై దృష్టి సాధించాలి

### హైదరాబాద్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు బి. కృష్ణ

సికింద్రాబాద్, మే 10 (వాయిస్ టుడే ప్రతినిధి): యువత, విద్యార్థులు క్రీడలపై దృష్టిసారించాలని హైదరాబాద్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు బి. కృష్ణ సూచించారు. ఈ మేరకు ఆదివారం ముషీరాబాద్ సమీపంలోని గాంధీనగర్ డివిజన్ జిహెచ్ఎంసి ప్లే గ్రౌండ్, లో హైదరాబాద్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులకు గ్రేడింగ్ కలర్ బెల్ట్స్ సర్టిఫికెట్లు, మెడల్స్ లను మాస్టర్ బి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి , మీర్ వహాజ్ అలీ ఖాన్ లు అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ బి, కృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో క్రీడాకారులకు రిజర్వేషన్ సైతం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ తైక్వాండో అసోసియేషన్ నాయకులు సీనియర్ కోచ్ లు లక్ష్మీనారాయణ స్వామి, విష్ణు, కళ్యాణ్, సాహస , హరిణి, సహస్ర , దిరాజ్ , క్రీడాకారులు పాల్గొన్నారు.



## పోలీస్ శాఖలో మరింత మెరుగైన స్మార్ట్ సొల్యూషన్స్ సేవలు

హైదరాబాద్, మే 10: పోలీస్ శాఖలో ఆధునిక ఐటీ టెక్నాలజీ, డిజిటల్ సేవలు, స్మార్ట్ సొల్యూషన్స్ ద్వారా సేవల సామర్థ్యాన్ని మరింత మెరుగు పర్చేందుకు తమవంతు పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు బిఎస్ఐటీ సాఫ్ట్వేర్ సర్వీసెస్ సంస్థ వ్యవస్థాపకులు, సీఈఓలు భానుచందర్ గారిగెల్లా, శారథ నేనావత్ లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సివి అనంద్ ఐపిఎస్ ను వారు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీజీపీతో స్మార్ట్ సొల్యూషన్స్ ద్వారా పోలీస్ శాఖలో సేవల సామర్థ్యాన్ని మరింత మెరుగుపర్చే అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. 11 సంవత్సరాలకు పైగా ఐటీ రంగంలో అనుభవం కలిగిన బీఎస్ఐటీ సాఫ్ట్వేర్ సర్వీసెస్ వెబ్ సైట్స్ డెవలప్మెంట్, మొబైల్ అప్లికేషన్స్, ఈఆర్పీ, క్లౌడ్ ఆధారిత సాఫ్ట్వేర్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. బీఎస్ఐటీ సాఫ్ట్వేర్ సర్వీసెస్ సంస్థ ఐటీ రంగంలో సాధిస్తున్న అభివృద్ధిని డీజీపీ అభినందించారు. ఐటీ సంస్థ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు అజిత్ రెడ్డి-లక్ష్మీ సౌజన్యలకు తన ఆశీస్సులు అందజేశారు. శాసనమండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి-పద్మావతి దంపతుల కనిష్ఠ కుమారుడు అజిత్ రెడ్డి పెళ్లి విశాఖపట్నం వాస్తవ్యులు మైసర్ల పద్మావతి-వెంకటరావు (లేట్) దంపతుల ఏకైక కుమార్తె ఐపీఎస్ అధికారిణి లక్ష్మీ సౌజన్యతో ఆదివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులకు తన ఆశీస్సులు అందజేశారు.



## ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు సాయికిరణ్-రితికలకు తన ఆశీస్సులు అందజేశారు. బిల్లకంటి ఎస్. శ్రీనివాస్-ఉమాదేవి దంపతుల ఏకైక కుమార్తె రితిక పెళ్లి అముల శివశంకర్-వీణ దంపతుల ఏకైక కుమారుడు సాయికిరణ్ తో ఆదివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ దోమల్ గూడలోని రామకృష్ణ మఠ్ సమీపాన ఉన్న పింగళి వెంకట్రామారెడ్డి ఏసీ కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట మున్నూరుకాపు సంఘం నాయకులు మురళీధర్ పటేల్, పలుగుల శ్రీనివాస్, సిరిగిరి విక్రమ్, యాద క్రాంతి, బండారు అనిల్ తదితరులు ఉన్నారు

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం 11 మే 2026

# నరేంద్రమోడీ నాయకత్వం ఈ దేశానికి శ్రీరామరక్ష



తొర్రూరు, మే 10 వాయిస్ టుడే : నరేంద్రమోడీ మూడోసారి ప్రధానమంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి తెలంగాణ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి విచ్చేస్తున్న సందర్భంగా ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈసభకు తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ , తొర్రూరు రూరల్ మండలం అద్యక్షులు గట్టు రాంబాబు ఆద్వర్యంలో పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు తరలి వెళ్ళడం జరిగింది. బీజేపి రాష్ట్ర నాయకులు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాత, నిత్య క్రృషి వలుడు, భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం తెలంగాణా అభివృద్ధి కాంక్షిస్తూ సుమారు పది వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి రాష్ట్రానికి రావడం శుభ పరిణామం అని, నరేంద్ర మోడీ గారి నాయకత్వం ఈ దేశానికి శ్రీరామరక్ష అని బెంగాల్ లో బీజేపీ గెలుపుతో మరోసారి నిరూపిత మైంది అని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కి ఎలాంటి వివక్ష లేకుండా టీమిండియా స్పూర్తిగా ప్రధాని నరేంద్ర మోడీ గారు అధిక శాతం నిధులను కేటాయిస్తూ తెలంగాణ సమగ్రాభివృద్ధికి చిత్త శుద్ధి తో క్రృషి చేస్తున్నారు అని తెలిపారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం నరేంద్ర మోడీ గారి క్రేజ్ మరింత పెరిగింది అని, యువతలో నరేంద్ర మోడీ గారి నాయకత్వం పట్ల విపరీతమైన క్రేజ్ వచ్చింది అని, బెంగాల్ లో బీజేపీ పోరాట పటిమను యావత్ భారత ప్రజలు హర్షిస్తున్నారని వారిని స్పూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా కమలం జెండా ఎగురవేసే విధంగా బీజేపీ శ్రేణులు పని చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలోజిల్లాప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు, సిరిపాటి విశాల్, కాగు నవీన్, మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, గుగులోత్ భాస్కర్ నాయక్, కొండ యాకన్న, సిహెచ్ విజయ్ కుమార్, గట్ల భరత్, గంధం రాజు, గుండా సురేష్, కొండపల్లి శ్రీనువాస్, కె.సోమయ్య, తాడిశెట్టి నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు వైష్ణవి-రూప్ కోమల్‌కు తన ఆశీస్సులు అందజేశారు. మామిండ్ల శ్రీనివాస్ -శైలజ దంపతుల కనిష్ఠ కుమార్తె వైష్ణవి పెళ్లి కోవిలపాటి మనోహర్ రావు-లక్ష్మీవనజ దంపతుల కనిష్ఠ కుమారుడు రూప్ కోమల్ తో ఆదివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ కొంపెల్లి సాయినగర్‌లోని చంద్రారెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట మున్నూరుకాపు సంఘం ప్రముఖులు పర్వతం సతీష్ తదితరులు ఉన్నారు.



## హజ్ యాత్రకు వెళ్తున్న అజీజ్‌కు సన్మానం

ఝరాసంగంమే (వాయిస్ టుడే) : ఖాయముల్ హక్ అన్నా కుమారుడు అజీజ్ హజ్ యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముక్తార్ అహ్మద్, నిసార్ అహ్మద్, షకీల్ అహ్మద్, అన్వార్, ఇమ్రాన్, ఇస్రాహుల్ హక్, అమీర్, కాషిఫ్, అర్మాన్ పాల్గొన్నారు.




## సామాజిక సంఘటనల సమాహారమే కవిత్వం

ఖమ్మం, మే 10( వాయిస్ టుడే ): వర్తమాన ఆధునిక కవిత్వం సామాజిక సంఘటనల సమాహారమే తనకవిత్వ సారమని ప్రముఖ కవి తుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నాడు జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సాహిత్యంతో సాయంకాలం అనే కార్యక్రమాన్ని ఖమ్మం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తన కవిత్వ ప్రయాణాన్ని ఆవిష్కరించారు. మానవీయ సంబంధాలు సంక్లిష్టమై పోతున్న సందర్భంలో మానవ సమాజం, ఎదుర్కొంటున్న సంక్షోభాలు, కుల మతతత్వం తో అమానవీయ పరిణామాలు తనను కదిలించాయని తెలిపారు. కవిగా భావావరణలో అంతః సంఘర్షణ కు గురైన సందర్భాల్లో కవిత్వం రాసినట్లు అంతరంగ అనుభవాన్ని వెల్లడించారు. సమన్వయకర్త మారాబత్తుల పెద్దన్న తుల శ్రీనివాస్ కవితా తత్వాన్ని వస్తు, రూప ప్రత్యేకతల్ని వివరించారు. తొలుత జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు కార్యక్రమ ప్రాధాన్యతను వివరించారు. ఎంపిక చేసిన కవితల్ని ప్రముఖ కవి గాయకులు కన్నెగంటి వెంకటయ్య, కటుకోజ్వల రమేష్ దేవయ్య తదితరులు విశ్లేషించారు. సభలో కవులు ఆనందాచారి, గద్దపాటి శ్రీనివాస్, సూఫీ శ్రీనివాస్, తోట సుభాషిణి, తాళ్లూరి రాధ, ఆంజనేయులు, పాగి వెంకన్న, కిన్నెర వెంకటేశ్వర్లు, ఊటుకూరి దామోదర్, మేళ్లచెర్వు బాబు, సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## "తాలు" పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దు

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం, మే 10( వాయిస్ టుడే ): రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి చేసుకునే సమయంలో "తాలు" పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి "తాలు" పేరుతో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించరాదని స్పష్టం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిర్దిష్ట కారణాలు లేకుండా తిరస్కరించ వద్దని సూచించారు.

ఏదైనా ధాన్యం ఎఫ్.ఏ.క్యూ. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేదని భావించిన పక్షంలో, వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారికి (డీఎస్‌వో) సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సమాచారం అందిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో కూడిన సాంకేతిక సహాయ కమిటీని రైస్ మిల్లులకు పంపించి ధాన్యం నాణ్యతను పరిశీలిస్తామని తెలిపారు. సాంకేతిక కమిటీ నివేదికలో నాణ్యత ప్రమాణాలు లేవని నిర్ధారణ అయిన పక్షంలో మాత్రమే ధాన్యాన్ని తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు అందరూ ధాన్యం స్వీకరణలో సహకరించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం కావాలంటే హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయంలో ఇబ్బందులు పడకుండా ప్రతి రైస్ మిల్లర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర విత్తన కార్పొరేషన్ చైర్మన్ దంపతులకు సన్మానం చేసిన అడెల్లి దేవస్థాన చైర్మన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 10: నిర్మల్ జిల్లా లోని సారంగాపూర్ మండలం లోని అడెల్లి పోచమ్మ ను ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర విత్తన కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి దంపతులు పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయంలో అన్వేష్ రెడ్డి దంపతులను అడేల్లి పోచమ్మ చైర్మన్ సింగం భోజగౌడ్ శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అడెల్లి పోచమ్మ మాజీ చైర్మన్ ఊట్ల రాజేశ్వర్, ఆలయ ఈవో భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## కవి వెంకట్‌కు రాష్ట్ర బీసి కవితా భేరి సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే10: నిర్మల్‌కు చెందిన తెలంగాణ రచయితల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి, సంస్కృతభాషా ప్రచార సమితి ఆదిలాబాదు నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సంస్కృతాంధ్రపద్యకవి డా బి.వెంకట్ రాష్ట్ర స్థాయి బీసీ కవితా భేరి సన్మానమును, అభినందనపత్రమును కుసుమ కళాపీఠం అధ్యక్షురాలు కుసుమరాధాకుమారి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా నామోజు బాలాచారి, తెలుగుభాషా సమితి అధ్యక్షులు పి బడేసాబ్, కార్యనిర్వాహణ అధ్యక్షులు డా పెబ్బేటి మల్లికార్జున్ చేతులమీదుగా అందుకున్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులోని చిక్కడపపల్లిలోగల శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన మందిరములో జరిగిన "మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి ఉత్సవాలకు ఒక సాహిత్య విభాగమునకు ముఖ్య అతిథి గా హాజరైనారు. అట్లే బీసి కవితా భేరీలో పద్యగానం చేశారు. సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్న బీసిలను కాపాడుకోవాలని తనదైనా పద్యాల్లో గానం చేశారు. 150 కి పైగా కవులు కవయిత్రులు రాష్ట్ర నలుమూలలనుండి పాల్గొన్నారు. పూర్వ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మధుసూధనాచారి, బి సీ సంఘం అధ్యక్షులు కృష్ణయ్యలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, జొన్న, వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

### రైతులకు నష్టం జరగకుండా చూడాలనీ డిమాండ్

### సిపిఐ ఎం ఆధ్వర్యంలో రేపు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలు జయప్రదం చేయండి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే10: జొన్న, మొక్కజొన్న, వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేసి రైతులకు నష్టం చేయకుండా చూడాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం ఆధ్వర్యంలో రేపు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐఎం నిర్మల్ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రెస్ మీట్‌లో సిపిఐఎం నిర్మల్ జిల్లా కార్యదర్శులకు సభ్యులు దుర్గం నూతన్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లిడాకూర్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు లిబర్కుంట గంగారాంలి నాయకులు లిపానగంటి నరేష్ కుమార్‌లి లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి వరి ,మొక్కజొన్న, జొన్న కొనుగోలు చేయడంలో ఆలస్యం చేయడంతో ఇప్పటికే అనేక మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అకాల వర్షాలు వలన దాన్యం నానిపోయి ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం కాలయాపన చేయడం సరైన యంత్రాంగాన్ని నియమించకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది. రైతు పంట పండించడం కంటే అమ్ముకోవడంలోనే ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సరైనటువంటి ధరలను ప్రభుత్వం చెల్లించడం లేదు. పండిన ధాన్యాన్ని సమయానికి కొనుగోలు చేయడంలో వైఫల్యం చెందుతూనే ఉన్నది. వరి ధాన్యం తరుగు పేరిట రైస్ మిల్లర్స్ 40 కేజీల బస్తాకు రెండు నుంచి మూడు కేజీలు అదనంగా తూకం వేసి రైతులను మోసం చేస్తూనే ఉన్నారు .బి ఆర్ ఎస్ పాలనలో జరిగినటువంటిదే నేడు కాంగ్రెస్ పాలనలో కొనసాగుతున్నది. పాలకులు ఎవరైనా రైతుల సమస్యల్ని పరిష్కరించే తీరు ఒకే విధానంలో కొనసాగుతుంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని పటిష్టం చేసి రైతాంగానికి నష్టం జరగకుండా కొనుగోలు చేయాలని తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిస్తున్నాం.



## నిర్మల్ జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి యువజన అధ్యక్షుడిగా భూక్య రమేష్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే10: నిర్మల్ జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి నిర్మల్ జిల్లా యువజన అధ్యక్షుడిగా భూక్య రమేష్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐబి భవనంలో నిర్వహించిన సమావేశంలో రమేష్ యువజన అధ్యక్షుడిగా గిరిజన విద్యార్థి విభాగ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లాల్లోని గిరిజన యువత విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో అశోక్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ బహిరంగ సభకు వెళ్లిన నిర్మల్ జిల్లా నాయకులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే10: హైదరాబాదులోని పేరేడ్ గ్రౌండ్లో లో ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు నిర్మల్ జిల్లా నుండి 550 వాహనాల్లో బిజెపి కార్యకర్తలు వెళ్లారు. మోడీ వస్తున్నాడు భరోసా ఇస్తున్నాడు అనే నినాదంతో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రావుల రామనాథ్ అన్నారు. మూడు రాష్ట్రాల్లో బిజెపి అఖండ విజయం సాధించిన స్ఫూర్తితో రాష్ట్రంలో సొంతగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ఈ యాత్ర సాగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రావుల రామనాథ్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి కరపత్రాలు పంచి హిందూ ఏక్తా యాత్రకు ఆహ్వానిస్తున్న కాషాయ శ్రేణులు

**హిందూ ఏక్తా యాత్రకు చకచకా ఏర్పాట్లు**

**గతం కంటే ఘనంగా జోష్ నింపుందుకు సిద్ధమైన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**16 ఏళ్లుగా అప్రతిహతంగా కొనసాగుతున్న హిందూ ఏక్తా యాత్ర**



కరీంనగర్,మే 10(వాయిస్ టుడే): హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 12న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'హిందూ ఏక్తా యాత్ర'కు ఏర్పాట్లు చకచకా కొనసాగుతున్నాయి. హిందువులందరినీ సంఘటితం చేయడమే లక్ష్యంగా ప్రతి ఏటా బాల గంగాధర్ తిలక్ గణేశ్ ఉత్సవాలను ప్రారంభించిన సంగతి తెలిసిదే. అదే స్పూర్తితో హిందువులందరినీ రాజకీయాలకు అతీతంగా సంఘటితం చేయాలనే లక్ష్యంతో సరిగ్గా 16 ఏళ్ల క్రితం బండి సంజయ్ కుమార్ గుప్పెడు మందితో కరీంనగర్‌లో "హిందూ ఏక్తా యాత్ర"ను ప్రారంభించారు.ఇంతింతై వటుడింతై అన్నట్లుగా గుప్పెడు మంది నుండి వందలుగా,వేలుగా హిందువులంతా తరలివచ్చి హిందూ ఏక్తా యాత్రలో పాల్గొంటున్నారు.ప్రతి ఏటా హిందూ ఏక్తా యాత్రకు వచ్చే హిందువుల సంఖ్య పెరుగుతూనే ఉంది.గత ఏడాది సైతం భారీ సంఖ్యలో జనం తరలివచ్చారు.ఈసారి అంతకు మించి ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. గతానికి భిన్నంగా ఈసారి 'హిందూ ఏక్తా యాత్ర'కు రావాలంటూ కాషాయ శ్రేణులు, కార్పొరేటర్లు ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్నారు. కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. కాషాయ శ్రేణులు తమ తమ డివిజన్లలోని, కాలనీల్లోని గోడలపై 'హిందూ ఏక్తా యాత్ర'కు తరలి రావాలంటూ స్వయంగా వాల్ పెయింటింగ్ రాశారు.సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు జనం ఉత్సాహం చూపుతుండటంతో వారికి ప్రత్యేకంగా రవాణా సదుపాయం కల్పించేందుకు కాషాయ శ్రేణులు సిద్ధమయ్యాయి. మరోవైపు ఎండాకాలం కావడంతో ఏక్తా యాత్రలో పాల్గొనే వారికి కాషాయ శ్రేణులు,హిందుత్వ వాదులు,వ్యాపారులు స్వచ్ఛందంగా మంచినీళ్లు, మజ్జిగ,ఇతర ఆహార పానియాలను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని వైశ్య భవన్ నుండి 12న సాయంత్రం 4 గంటలకు హిందూ ఏక్తా యాత్ర ర్యాలీ ప్రారంభం కానుంది. ర్యాలీ ఆరంభంలోనే వైశ్యాభవన్ వద్ద హిందుత్వ వాదులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగిస్తారు. అనంతరం వైశ్యా భవన్ నుండి ప్రారంభమయ్యే ర్యాలీ రాజీవ్ చౌక్,టవర్ సర్కిల్, గంజ్, కమాన్, వన్ టౌన్, వెంకటేశ్వర టెంపుల్, అమరవీరుల స్థూపం, జయశంకర్ సర్కిల్,రాజీవ్ చౌక్ మీదుగా తిరిగి వైశ్య భవన్ కు చేరుకుంటుంది. ఇక్కడే హిందూ ఏక్తా యాత్రను ముగిస్తారు.ఈ యాత్రకు కులాలను,రాజకీయాలను పక్కన పెట్టి హిందువులంతా రావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల కార్యకర్తలంతా ఈ యాత్రకు హాజరవు తుండటం విశేషం. ముఖ్యంగా వివిధ కుల సంఘాల నాయకులంతా సంఘీభావం తెలిపారు.వీరితోపాటు వివిధ వృత్తి సంఘాలు,ధార్మిక సంస్థలు, కళాకారులు,కార్మిక సంఘాల నాయకులు ఈ యాత్రలో పాల్గొనబోతోన్నాయి. దాదాపు 6 గంటలపాటు కొనసాగే హిందూ ఏక్తా యాత్రలో పాల్గొనే హిందుత్వ వాదులు,కరీంనగర్ పట్టణ ప్రజలను ఆకట్టుకునేలా వివిధ రూపాల్లో కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఇప్పటికే కేరళ నుండి హనుమంతుడు.. హైదరాబాద్ నుండి శ్రీరాముడి విగ్రహాలను కరీంనగర్ కు తరలిస్తున్నారు.ఢిల్లీ నుండి ప్రత్యేక వేషధారణలతో ఆకట్టుకునే కళాకారులను రప్పిస్తున్నారు.కేరళ నుండి డప్పు వాయిద్య కళాకారులు వస్తున్నారు. ప్రత్యేకంగా సిరిసిల్ల నుండి ప్రతి ఏటా ధ్వజాలు రాబోతున్నాయి.గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలతో ప్రజల్లో అయోమయం నెలకొన్న నేపథ్యంలో "హిందూ ఏక్తా యాత్ర" సందర్భంగా వాటన్నింటినీ పటా పంచలు చేస్తూ హిందుత్వ వాదుల్లో జోష్ నింపేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సిద్ధమయ్యారు. ముఖ్యతో తనతోపాటు రాష్ట్రంలోని అనేక మంది హిందుత్వ వాదులపైనా,కుటుంబ సభ్యులపైనా లౌకిక వాద ముసుగులో కొనసాగుతున్న దాడులను ఎండగడుతూ హిందుత్వ వాదులందిరినీ ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా హిందూ ఏక్తా యాత్రను కొనసాగించనున్నారు.




## అఖిలభారత రైతు మహాసభలకు మాస్ లైన్ మద్దతు

తొర్రూరు, మే 10 వాయిస్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో ఈనెల 11, 12,13 తేదీలలో జరిగే అఖిలభారత ఐక్య రైతుసంఘం ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. అఖిలభారత మహాసభలకు మద్దతుగా ఆదివారం తొర్రూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 11వ తేదీన ఇల్లందు నగరంలో సుమారు 20వేల మంది రైతులతో భారీ మహా ప్రదర్శన ఉందని, 12,13 తేదీలలో 16 రాష్ట్రాల నుండి ఎంపిక చేసిన రైతు ప్రతినిధులు హాజరు కానున్నారని అన్నారు. అఖిలభారత స్థాయి నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్,మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు రైతు సంఘం కన్వీనర్ చర్పల రంగారెడ్డి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,పలు రైతు సమస్యలపై గలమెత్తుతున్న రైతు పక్షపాతి వడ్డే శోభనాధీశ్వరరావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించనున్నారని తెలిపారు. గత 15 రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాపితంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో మహాసభల విజయవంతం కై విస్తృత ప్రచారాన్ని సాగించామని తెలిపారు. ఎనమామల, ఇల్లందు, తొర్రూరు, నెక్కొండ, కేసముద్రం, నర్సంపేట తదితర వ్యవసాయ మార్కెట్లలో సైతం ప్రచారం ఉధృతంగా సాగిందన్నారు. దేశానికి అన్నం పెడుతున్న రైతు సమస్యలు పరిష్కరించడంలో నేటి మోడీ ప్రభుత్వం విఫలమైందని రైతు ఆత్మహత్యలు వలసలు పెరిగాయని అన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానంటూ విత్తన మార్కెటు విద్యుత్ చట్టాల సవరణకు పూనుకొని కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మార్పులు చేయటానికి రంగం సిద్ధం అయిందని అన్నారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయకపోవడంతో పంట పండించిన రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని అన్నారు. ఇటీవల ఎరువుల ధరలను భారీగా పెంచి రైతును మరింత అప్పులపాలు చేయడానికి బడా కంపెనీలకు మోడీ ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందని అన్నారు. ఇంకా రైతాంగం ఎదుర్కొంటున్న తదితర సమస్యలను చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను రూపొందించుకోవడానికి మహాసభలను నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఆమహాసభలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తోరూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు మొక్కజొన్నలు పోసుకొని సుమారు 20 రోజుల నుంచి పడిగాపులు పడుతున్నారని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన సంచులు తూకాల పూర్తి చేసి లారీల ద్వారా ధాన్యాన్ని మొక్కజొన్నలను తరలించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో తడిసిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో శ్రీరాం పుల్లయ్య ,గుండాల సోమనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లిన కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణులు

**వాహనశ్రేణిని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**




కరీంనగర్, మే 10(వాయిస్ టుడే): హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించిన ప్రధాని మోదీ సభ (జనాగ్రహ సభ) కోసం కరీంనగర్ జిల్లా నుండి భారీ ఎత్తున బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. కరీంనగర్ నుండి సభ కోసం తరలి వెళ్లిన వాహనాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో దాదాపు తొమ్మిది వేల కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోది రాష్ట్ర పర్యటనకు రావడం జరిగిందన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రధానమంత్రిగా మూడో సారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రప్రదంగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో జనాగ్రహ సభ పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రధానమంత్రి మోది హాజరయ్యే ఈ సభను ప్రతిష్టాత్మకంగా,చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహించాలనే విధంగా రాష్ట్ర పార్టీ ఆలోచన చేసిందన్నారు. తెలంగాణలో బిజెపిని బలోపేతం చేసే లక్ష్యంతో,అశేష జన వాహినీ సభకు తరలివచ్చే విధంగా ప్రయత్నాలు చేసిందన్నారు.ఆ దిశలోనే జిల్లా పార్టీ ఆధ్వర్యంలో సభకు భారీ ఎత్తున బిజెపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు 120 ఆర్టీసీ బస్సులు,ప్రైవేట్ బస్సులతో పాటు దాదాపు 500 (సొంత వాహనాలు) కార్లలో సభకు తరలి వెళ్లారన్నారు.ప్రధాని మోదీ సభ తో తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు సంభవించే అవకాశం ఉందన్నారు.సభ అనంతరం దక్షిణ భారతదేశానికి తెలంగాణ కీలక మలుపు అవుతుందని,బిజెపికి ప్రవేశ ద్వారంగా తెలంగాణ అయ్యే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్, ఉపాధ్యక్షులు సాయిని మల్లేశంబిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు,అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూముల అనిల్,పంజాల ప్రశాంత్,దేశెట్టి శ్రీనివాస్,ముతక మహేష్,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్, జేఈఈ అకడమిల పేరిట ఇంటర్ అడ్మిషన్ చేస్తున్న యాజమాన్యంపైన చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్**




కరీంనగర్,మే 10(వాయిస్ టుడే): అకాడమీల పేరుతో విద్యను వ్యాపారం చేస్తున్న యజమ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంకమ్మతోటలోని జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగాజిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణం లో అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అకాడమీ ల పేరిట ఇంటర్ అడ్మిన్ చేస్తున్న యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. పర్మిషన్ లేని కళాశాలలకు ప్రజా ప్రతినిధులు వచ్చి ఓపెనింగ్ చేయడం సిగ్గు చేటు అన్నారు. అకాడమీల పేరుతో నడుస్తున్న కళాశాలలో ఇంటర్మీడియట్ అధికారికి ఎందుకు కనబడడం లేదని అన్నారు. తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు చేస్తున్న వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.ఒక కళాశాలకు పర్మిషన్ ఉండి బ్రాంచీల పేరిట అపార్ట్మెంట్లలో కళాశాలలో ప్రారంభిస్తున్న పరిస్థితి ఉంది. అదేవిధంగా తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది.అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా హెడింగులు,సోషల్ మీడియాలో ప్రచారాలు చేస్తున్న పరిస్థితి ఉంది.అడ్మిషన్ ఒక పేరు మీద చేసి సర్టిఫికెట్ వేరే కళాశాల పైన ఇస్తున్న పరిస్థితి కరీంనగర్లో నెలకొంది కావున తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి వారి పైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది లేకపోతే అనుమతులు లేకుండా నడుస్తున్న అకాడమీలపైన దాడులు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షుడు అసంపల్లి వినయ్, ఇసాక్, సహాయ కార్యదర్శి భోగేశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు సందేశ్ రోహిత్ రాకేష్ పాల్గొన్నారు.

## జహీరాబాద్ స్మార్ట్ సిటీ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్‌లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి**



ఝరాసంగంమే10 (వాయిస్ టుడే): జహిరాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న జహీరాబాద్ స్మార్ట్ సిటీ ఇండస్ట్రియల్ ప్రాజెక్టర్‌లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఝరాసంగం.యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి కోరారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి లభించాలని, పరిశ్రమలు ఏర్పాటుచేసే సమయంలో స్థానికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. జహీరాబాద్ ప్రాంతం వ్యవసాయ, ఉద్యాన పంటలకు ప్రసిద్ధి చెందిన నేపథ్యంలో, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఇలా చేస్తే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడమే కాకుండా, స్థానిక రైతుల సంక్షేమానికి కూడా దోహదం అవుతుందని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## శ్రీ విఘ్నేశ్వర కళా పరిషత్ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో వివాహ వేడుకలో సంగీత విభావరి



నాగార్జునసాగర్ మే 10: వాయిస్ టుడే: శ్రీ విఘ్నేశ్వర కళా పరిషత్ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో స్థానికంగా జరిగిన వివాహ వేడుకలో సంగీత కార్యక్రమం ఆహుతులను అలరించింది. విఘ్నేశ్వర కళాపరిషత్ వ్యవస్థాపకులు శ్రీ దండు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు పాత, కొత్త చిత్రాల మేళవింపుతో మధుర గీతాలను ఆలపించారు. వివాహ వేడుకకు విచ్చేసిన బంధుమిత్రులు, అతిథులు పరిషత్ కళాకారుల గానాన్ని, వాద్య సహకారాన్ని ప్రశంసించారు. పెళ్లి వేదిక ప్రాంగణం సంగీత మయంగా మారడంతో అందరూ ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ, "కళను ప్రోత్సహించడం, శుభకార్యాల్లో సంగీతం ద్వారా ఆనందం పంచడం మా పరిషత్ లక్ష్యం" అని తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయకులు క్రాంతి, సరస్వతి, రామారావు, ఏ కె, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ ఉన్నా అదృష్టం లేక ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న వికలాంగుడు



గంగాధర, మే10(వాయిస్ టుడే): ప్రతిభ ఉన్నా అదృష్టం లేకుంటే ఎంతటి వారైనా ఇబ్బందులు పడాల్సిందేనని వికలాంగుడు ఓదెల నరేష్ జీవిత గాథ చూస్తే అర్థం అవుతుంది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన నిరుపేద మధ్యతరగతి కుటుంబానికి వికలాంగుడు ఓదెల నరేష్ తాను 2011 నుండి ఇప్పటివరకు అనేక రకాల కవితలు రాస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న వికలాంగుడు ఓదెల నరేష్ మాతృ దినోత్సవ సందర్భంగా కవిత రాసి పోస్ట్ చేయగా తెగ వైరల్ గా మారింది అన్నాడు. 2011 నుండి ఇప్పటివరకు అనేక రకాల కవితలు రాసిన ఏ ప్రభుత్వం కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అని వికలాంగుడు ఓదెల నరేష్ వాపోయాడు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుడు రాసిన కవితలు గురించి ఏదైనా ఉద్యోగం స్పెషల్ కేస్ కింద కల్పించకపోతే తన చావే శరణ్యం అని వాపోయాడు. వికలాంగుడు ఓదెల నరేష్ డిగ్రీ ఐటిఐ వరకు చదువుకున్నాడు అనేక రకాల పోటీ పరీక్షలు రాసిన ఏనాడు విజయం దక్కలేదని కన్నీరు మున్నీరయ్యాడు.నరేష్ కుటుంబం చాలా నిరుపేద మధ్యతరగతి కుటుంబం వారి తల్లిదండ్రులు వృద్ధులు అయినా వికలాంగుడు ఎన్నో కవితలు వ్రాస్తూ ఎన్నో అవార్డులు పొందాడు తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న ఓదెల నరేష్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం స్పెషల్ కేసు కింద ఉద్యోగం కనిపించాలని తెలిపారు.తనుకు ఉద్యోగం కల్పించక పోతే తన చావే చివరి హస్తం అని వాపోయాడు.



## నూతన వధూవరులను ఆశీర్వధించిన ఎమ్మెల్యే సత్యం

బోయినపల్లి ఏప్రిల్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) : బోయినపల్లి మండలంల తడగొండ గ్రామానికి చెందిన ఆకుల జలంధర్ -శ్రావణి ల వివాహానికి చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## ధాన్యం తూకాల్లో మోసాలను సహించం: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్,మే 10(వాయిస్ టుడే): ధాన్యం తూకాల్లో మోసాలను సహించబోమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారని రైతుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు తిమ్మాపూర్ మండలం రేణికుంటలోని ఓ ప్రైవేట్ రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోళ్ల తీరుపై రైస్ మిల్లు యజమాని అడిగి తెలుసుకున్నారు. తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నట్టుగా రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఇక నుంచి ఆ విధానానికి స్వస్తి పలకాలని ఆయన స్పష్టం చేశారు.అన్లోడింగ్ లో తీవ్రమైన జాప్యం జరగడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని,ఈ దృష్ట్యా అన్ లోడింగ్ త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన మిల్లు యజమానిని,అధికారులను ఆదేశించారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**